క్లుప్తంగా

పెరటి కోళ్లతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



కోడి పిల్లలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ పుష్పలత

ఇంద్రవెల్లి: పెరటి కోళ్లతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జెడ్పీటీసీ ఆర్క పుష్పలత అన్నారు. ఆదివారం మండలంలోని బోడ్డిగూడ, కోబ్బయ్‌గూడ, దనోర (బి), పాటగూడ, నవగూడ, మర్కగూడ గ్రామాల్లో గిరిజనులకు ఐటీడీఏ ఆధ్వర్యంలో కోడి పిల్లలను పంపిణీ చేశారు.ఈసందర్భంగా డీవీహెచ్‌వో కిషన్ మాట్లాడుతూ.. ఐటీడీఏ ద్వారా అందించిన 110 మంది కోలాం గిరిజన లబ్ధిదారులకు 25 కోళ్ల చొప్పున అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యేర్మ జాకేశ్వర్, పశువైద్యాధికారులు సుదేష్, రమేశ్, సిబ్బంది గయక్‌వాడ్ అనిల్, రాందాస్ పాల్గొన్నారు.

‘రైతులను ఆదుకోవాలి’

బోథ్: వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజు యాదవ్ అన్నారు. ఆదివారం దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఎకరానికి రూ. లక్ష రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు అధైర్యపడవద్దని ఎంపీ సోయం బాపురావు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇందులో బీజేపీ కార్యదర్శి శ్రీకాంత్, ముత్యం, సోలంకి సాయి, శివారెడ్డి, గంగయ్య, గుండయ్య, జనార్దన్ పాల్గొన్నారు.

నేరడిగొండ: వర్షాలకు మొక్కజొన్న, జొన్న పంటలు దెబ్బతిన్నాయని, ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం అందించాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు సాబ్లే సంతోష్ సింగ్‌లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం మాట్లాడారు. వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించాలన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలులో ఉంటే రైతులకు మేలు జరిగేదన్నారు. సమావేశంలో నాయకులు సోలంకి ప్రశాంత్, ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి శేఖర్ పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించాలి

నేరడిగొండ: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై సాయన్న అన్నారు. ఆదివారం సాయంత్రం రోల్‌మామడ టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. ప్రతీ వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలన్నారు. రోడ్డుపై అతివేగంగా వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గీతా పారాయణం

బోథ్: మండలంలోని సొనాల రామాలయంలో ఆదివారం గీతా పారాయణం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులకు అల్లోల నర్సింగ్ రెడ్డి మార్గనిర్దేశం చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జీవీ. రమణ, సర్పంచ్ చెట్లపెల్లి సదానందం, రామాలయ కమిటీ సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.

వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నార్నూర్: మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఆదివారం రిమ్స్ వైద్యులు వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులు దగ్గు, జలుబుతో బాధపడుతున్నారని గుర్తించి, మందులు పంపిణీ చేశారు. రిమ్స్ వైద్యులు సందీప్ జాదవ్ ప్రొఫెసర్ రాహుల్, భరత్ పాల్గొన్నారు.

వృథాగా ఉపాధిహామీ బోర్డులు



మూలన పడేసిన బోర్డులు

తాంసి: ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపడుతున్న పనులు పారదర్శకంగా ఉండే విధంగా ప్రభుత్వం ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేస్తోంది. గ్రామంతో పాటు పనుల వివరాలు, ఖర్చు, కూలీల సంఖ్య వివరాలు ఉంటాయి. కానీ భీంపూర్ మండలంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేయాల్సిన బోర్డులు అధికారుల నిర్లక్ష్యంతో మండల కేంద్రంలోనే వృథాగా పడి ఉన్నాయి. అధికారులు స్పందించి పని జరిగిన ప్రదేశంలో బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

నిరుపయోగంగా బస్టాండ్



నిరుపయోగంగా ఇచ్చోడ బస్టాండ్

- పునరుద్ధరణకు అధికారుల మీనమేషాలు
- శిథిలావస్థకు చేరిన భవనం
- తాత్కాలిక బస్టాండ్ వద్ద ప్రయాణికుల పడిగాపులు



తాత్కాలిక బస్టాండ్ వద్ద ప్రయాణికుల పడిగాపులు

ఇచ్చోడ: బస్టాండ్ పునరుద్ధరణకు ఆర్టీసీ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. లక్షల రూపాయలతో నిర్మించిన బస్టాండ్ 25 ఏళ్ల నుంచి నిరుపయోగంగా మారింది. దీంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. ఇచ్చోడ కేంద్రంగా వేల మంది ప్రయాణికులు ప్రతీ రోజు ప్రయాణిస్తుంటారు. తాత్కాలిక బస్టాండ్ వద్ద కనీస సౌకర్యాలు లేక నరకయాతనకు అనుభవిస్తున్నారు. ఆర్టీసీ ఆదాయంపై చూపిస్తున్న ప్రేమ వసతులపై చూపడం లేదని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఊరికి దూరంగా ఉందనే..

మండల కేంద్రంలో 25 ఏళ్ల కిందట రెండెకరాల స్థలంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించారు. అప్పట్లో ఊరికి దూరంగా ఉందని ప్రయాణికులు బస్టాండ్‌లో దిగి రావడానికి ఇబ్బంది పడుతున్నారనే సాకుతో ఆర్టీసీ అధికారులు మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌజ్ ఎదుట తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేశారు. కనీసం అక్కడ కూర్చోవడానికి కూడా స్థలం లేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

పట్టింపు కరువు..

గత పదేళ్ల నుంచి వ్యాపార వాణిజ్యపరంగా ఇచ్చోడ మండల కేంద్రం రోజురోజుకూ విస్తరిస్తూ అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. బస్టాండ్‌కు అతీసమీపంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు ఉన్నాయి. బస్టాండ్‌కు ఆనుకొని ఇళ్ల నిర్మాణలు జరిగాయి. ప్రసుతం బస్టాండ్ ఇళ్ల మధ్యలోకి వచ్చింది. కానీ బస్టాండ్ ఊరికి దూరంగా ఉందన్న సాకుతో పట్టించుకోవడం లేదు.

బస్టాండ్‌ను ప్రారభించాలి



మండల కేంద్రంలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్‌ను సంబంధిత అధికారులు వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలి. బస్టాండ్ ప్రారంభిస్తే ప్రయాణికులు వసతులు కల్పించవచ్చు.

– శివ, ఇచ్చోడ

ఇబ్బంది పడుతున్నాం



తాత్కాలికంగా బస్టాండ్ వద్ద కనీస సౌకర్యాలు కూడా లేవు. మహిళ ప్రయాణికులకు కనీసం నిల్చోవడానికి స్థలం లేదు. దీంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. ఆర్టీసీ బస్టాండ్ పునరుద్ధరించి ప్రయాణికుల ఇబ్బంది తొలగించాలి.

– రాథోడ్ మౌనిక, ఇచ్చోడ

పునరుద్ధరణకు చర్యలు

ఇచ్చోడలో ఆర్టీసీ బస్టాండ్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం. తాత్కాలిక బస్టాండ్ వద్ద ప్రయాణికులకు ఇబ్బందులు ఉన్నాయి. త్వరలోనే బస్టాండ్‌ను పునరుద్ధరిస్తాం. అలాగే వసతులు కూడా కల్పిస్తాం.

– కల్పన, ఆర్టీసీ డీఎం, ఆదిలాబాద్

అటెన్షన్ ప్లీజ్.. బీటీ అనుసంధానం ఎప్పుడో?



బేల: మండలంలోని ఎకోరి, తెలంగ్‌రావుగూడ గ్రామాల మధ్యన బీటీ రోడ్డు మార్గంలో ఆరేళ్ల క్రితం (కోర్ట-చనాఖా బ్యారేజీ) పెన్‌గంగ కెనాల్ నిర్మించారు. ఈ కెనాల్‌పై వంతెన నిర్మించారు. కానీ బీటీ రోడ్డుకు అనుసంధానం చేయలేదు. వంతెన ఎత్తుకు, రోడ్డు కిందకు అయింది. దీంతో వాహనాదారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి.

– సంబంధిత అధికారి: రవీందర్, ఈఈ ఇరిగేషన్ శాఖ, ఫోన్: 99492 10369

మాతృమూర్తి కోసం.. ఉద్యోగం వదిలి

- తీర్థయాత్రలకు తిప్పుతున్న కుమారుడు
- జిల్లా కేంద్రానికి రాక



యోగానంద సరస్వతి స్వామీజీతో మాట్లాడుతున్న కృష్ణ కుమార్, అతని తల్లి

ఆదిలాబాద్: విలువలు మరిచి.. తల్లిదండ్రులను అనాథలకు మార్చి వృద్ధాశ్రమాకే పరిమితం చేస్తున్న పిల్ల లు ఉన్న నేటి రోజుల్లో.. అమ్మ కోసం తన ఉద్యోగాన్ని త్యాగం చేసి.. వేల కిలోమీటర్లు ప్రయాణిస్తూ.. ఆమెకు ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శింపచేస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నాడు కర్ణాటకకు చెందిన దక్షిణామూర్తి కృష్ణకుమార్. తన తండ్రి బహుమానంగా ఇచ్చిన చేతక్ స్కూటర్ పైనే తల్లి చూడరత్నమ్మతో 65,025 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయించి ఎన్నో దేవాలయాలను చూపాడు. జిల్లా కేంద్రంలోని శ్రీరామ చంద్ర గోపాల కృష్ణ మఠాన్ని ఆదివారం తన తల్లితో కలిసి దర్శించుకున్నారు. అనంతరం మఠాధిపతి యోగానంద సరస్వతి స్వామీజీతో ముచ్చటించి, మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం పట్టణంలోని మంగ మఠాన్ని దర్శించుకున్నారు. వీరి వెంట సేవా సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆరే భూమన్న, కోరెడ్డి లెనిన్ సభ్యులు, వై.మాధవ్, కోటేశ్వరరావు, హన్మండ్లు, సంతోష్, ప్రశాంత్, శ్రీధర్ ఉన్నారు.

పార్టీలకతీతంగా అభివృద్ధి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రామన్న

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని అన్నివార్డుల్లో పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. 47వ వార్డు పరిధిలో రూ.23 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, చిల్డ్రెన్ పార్కును ఆదివారం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేశారు. చిన్నారులు ఆడుకునేందుకు ఉంచిన ఆట పరికరాలను పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీశ్, బండారి పోషన్న, రాజు, కృష్ణ, బియ్యాల అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని అబ్దుల్లా చౌక్‌లో ఎంఐఎం పార్టీకి చెందిన అన్సార్‌తో పాటు 500 మంది యువకులు, కాలనీవాసులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే జోగు రామన్న కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, పట్టణ అధ్యక్షుడు అజయ్, ఫ్లోర్ లీడర్ బండారి సతీశ్, యూనుస్ అక్బాని పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

బేల: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రూ. 1.56 కోట్ల వ్యయంతో నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మరింత మెరుగైన వైద్య సేవల కోసం మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాథోడ్ నరేందర్, ఎంపీపీ శాక్రే వనిత గంభీర్, జక్కుల మధుకర్, ప్రమోద్‌రెడ్డి, వైద్య కిషన్, ఇంద్రశేఖర్, సుదర్శన్, శాక్రే మంగేష్, తన్వీర్ ఖాన్, గోడం సునీల్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్

జైనథ్: క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని దీపాయిగూడలో క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే జోగు రామన్న తల్లిదండ్రుల స్మారకార్థం క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ సర్సన్ లింగారెడ్డి, సర్పంచ్ బొల్లి గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

విద్యార్థికి అభినందన

బోథ్: బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అంగరక్షకుడు వేణు కుమార్తె వాహిని కోరుకొండ సైనిక్ స్కూల్‌లో సీటు సాధించింది. కాగా చిన్నారిని ఎమ్మెల్యే అభినందించి స్వీట్లు తినిపించారు. దేశవ్యాప్తంగా ఉన్న 33 సైనిక్ పాఠశాలల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కేవలం 10 సీట్లు ఉండగా.. అందులో వాహిని సీటు సాధించడం అభినందనీయమన్నారు.

అన్నదానం

ఆదిలాబాద్‌టౌన్: పేదల ఆకలి తీర్చడంలో ఎంతో తృప్తి కలుగుతుందని సంగెం చారిటబల్ ట్రస్ట్ నిర్వాహకులు సుధీర్‌కుమార్ సంగెం అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సభ్యులు మహేందర్ రెడ్డి, సలీమ్, సుభాష్, పవన్, రాజయ్య, లఖన్ పాల్గొన్నారు.

బీసీ కార్యవర్గం ఎన్నిక

తలమడుగు: మండల కేంద్రంలో ఆదివారం బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేకల రవికాంత్, ప్రధాన కార్యదర్శిగా వెంకన్నను ఎన్నుకున్నారు. వీరిని జిల్లా అధ్యక్షుడు చిక్కల దత్తు, శ్రీనివాస్ సన్మానించారు. సంఘం అభివృద్ధికి అన్నివిధాల కృషి చేస్తామన్నారు. నాయకులు వెంకటేశ్ పాల్గొన్నారు.

నేడు బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

ఇచ్చోడ: బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించనున్నట్లు అసెంబ్లీ కన్వీనర్ సూర్యకాంత్ గిత్తె తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఉదయం 11 గంటలకు టీఎస్‌పీఎస్సీ లీకేజీలకు నిరసనగా ధర్నా చేస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

తలమడుగు: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఆదివారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు తన నివాసంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని రుయ్యడి గ్రామానికి చెందిన నిమ్మల సుదర్శన్‌రెడ్డికి రూ. 24 వేలు, తలమడుగుకు చెందిన ఎలుగు అనసుయకు రూ. 17,500, గుర్రల లక్ష్మికి రూ. 14,500, తక్కలపెల్లి సులోచనకు రూ. 28,000, దేవిదాస్‌కు రూ. 20,000, సుంకిడి గ్రామానికి చెందిన మల్లమ్మకు రూ.24,000 చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ.. అప్పు చేసి వైద్యం చేసుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి మెట్టి కిరణ్‌కుమార్, గోక జీవన్ రెడ్డి, తోట వెంకటేశ్, గంగధార్, ప్రకాష్, సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జైనథ్: ఆసుపత్రి ఖర్చులతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేదలను ఆదుకునేలా సీఎం రిలీఫ్‌ఫండ్ అండగా నిలుస్తోందని జైనథ్ సర్పంచ్ దుమాల దేవన్న అన్నారు. ఆదివారం గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 60వేల చొప్పున మొత్తం 2.40లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారులు ఈ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్ రెడ్డి, లస్మన్న, గణేష్ యాదవ్, రుపేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



అగ్నిగుండం నుంచి నడుస్తున్న భక్తులు

తాంసి: మండల కేంద్రంలోని విద్యానగర్ సాయిబాబా ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాగణంలో హోమం, అర్చన కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో అగ్నిగుండం ఏర్పాటు చేసి అందులో నుంచి భక్తులు నడిచి వెళ్లారు. అనంతరం శివపార్వతుల కల్యాణం నిర్వహించారు.

బీజేపీ జిల్లా నాయకురాలు సుహాసిని రెడ్డి పూజలు చేశారు. ప్రహరీ నిర్మాణం కోసం రూ.2 లక్షలు అందించిన దాత కంది లక్ష్మారెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, సర్పంచ్ కృష్ణ, సభ్యులు శ్రీనివాస్, అనిల్, రాఘవేంద్ర, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల్లో ‘కొలాంగూడ’



కొలాంగూడ రోడ్డు దుస్థితి

- కనీస సౌకర్యాలు కరువు
- ఇబ్బంది పడుతున్న గిరిజనులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



గుడిసెల్లో నివాసం ఉంటున్న గిరిజనులు

నార్నూర్: ఐటీడీఏ ద్వారా గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా.. అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. గిరిజనుల్లో మొత్తం 33 తెగలు ఉన్నాయి. అందులో కొలాం గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏలో పీటీజీ పేరుతో ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి ప్రత్యేకాధికారిని నియమించింది. వారికి కావాల్సిన విద్య, వైద్యం సంక్షేమానికి కృషి చేస్తుంది. కానీ కొలాం గిరిజనుల పరిస్థితి అధ్వానంగా ఉంది. గ్రామాల్లో కనీస సౌకర్యాలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికి కూలీ పని చేసి పూరి గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. నార్నూర్ మండల కేంద్రానికి కేవలం 10 కిలో మీటరు దూరంలో ఉన్న భీంపూర్ కొలాంగూడలో 20 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి.

కూలీలుగా చిన్నారులు..

గ్రామంలో సరైనా రోడ్లు లేవు. ఇళ్లు లేక గుడిసెల్లోనే ఉంటున్నారు. గ్రామంలో దాదాపు 25 నుంచి 30 మంది చిన్నారులు ఉన్నారు. వారికి అంగన్‌వాడీ కేంద్రం లేదు. పక్క గ్రామమైన గొండుగూడకు చెందిన అంగన్‌వాడీ టీచర్‌నే నియమించారు. పాఠశాల భవనం ఉన్న గత 15 ఏళ్లుగా ఉపాధ్యాయులు లేక చదువుకు దూరంగా ఉండి కూలీగా మారుతున్నారు. గతంలో ఐటీడీఏ పీవో ఆర్వీ కర్ణన్ గ్రామాన్ని సందర్శించి వారికి సోలార్ ల్యాంప్ అందించారు. చిన్నారులను దృష్టిలో ఒక సీఆర్టీని నియమించి పాఠశాలను తెరిపించారు. పాఠశాల భవనం ఉన్నా.. ఉపాధ్యాయ పోస్టు మంజూరు కాకపోవడంతో పక్కన ఉన్న గొండుగూడ ప్రాథమిక పాఠశాల నుంచి మధ్యాహ్న భోజనానికి సంబంధించి సామగ్రిని తీసుకెళ్లి వండి పెట్టేవారు. పీవో బదిలీపై వెళ్లడంతో అది మున్నాళ్ల ముచ్చటగానే మారింది. ఆ తరువాత వచ్చిన అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం వ్యవసాయ కూలీగా పనులకు వెళ్తున్నారు. అధికారులు స్పందించి గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్తా



భీంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొలాంగూడలో 20 నుంచి 30 కుటుంబాలు ఉంటాయి. సీసీరోడ్డు, పాఠశాల భవనం ఉంది. కానీ ఉపాధ్యాయుడి పోస్ట్ లేదు. సమస్యలను ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్తా.. డబుల్ ఇళ్లు మంజూరు కోసం ప్రయత్నం చేస్తాను.

– విష్ణు రాథోడ్, సర్పంచ్ భీంపూర్

సందడిగా వారసంత



తాంసి: భీంపూర్ మండల కేంద్రంలో నిర్వహించే వారసంత ఆదివారం కొనుగోలుదారులతో కిటకిటలాడింది. ఆయా గ్రామాల ప్రజలు వారసంతలో వస్తువులు కొనుగోలు చేసేందుకు పెద్దఎత్తున వచ్చారు. బుధవారం ఉగాది పండుగ ఉండడంతో తమకు కావాల్సిన వస్తువులు, సరుకులు కొనుగోలు చేశారు.